

కబడ్డీ పోటీలు ప్రారంభం

కెరమెరి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతర ఉత్సవాల్లో మంగళ వారం కబడ్డీ పోటీలను ప్రారంభించారు. మాజీ ఎంపీపీ మోతిరాం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో భరత్ భూషణ్, రాము పాల్గొన్నారు.

'పెట్రోల్ బంకుల్లో కల్తీని అరికట్టాలి'

ఆసిఫాబాద్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో కల్తీని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంగళవారం కలెక్టరేట్ ఏవో మదుకర్‌కు డీవైఎఫ్ఐ, టీఏజీఎస్, కేవీపీఎస్, సీఐటీ యూ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెట్రోల్ బంక్ యజమానులు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, సరైన సౌకర్యాలు కల్పించకుండా బంకులు నడుపుతున్నారని దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతు న్నారన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కార్తీక్, దినకర్, మాలశ్రీ, రాజేందర్, టికానంద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంఈవో సుభాష్ హెచ్ఎం సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

- 8వ తేదీ తర్వాత నోటిఫికేషన్ జారీ చేసే యోచన
- జిల్లాలో 126 టీచర్, 397 ఆయాల పోస్టులు ఖాళీ
- ఇంటర్ అర్హత తప్పనిసరి చేస్తూ కేంద్రం మార్గదర్శకాలు

అంగన్‌వాడీ కేంద్రాల్లో పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే నోటిఫికేషన్ జారీ చేసేందుకు ప్రభుత్వం యోచిస్తోంది.



త్వరలో అంగన్‌వాడీ పోస్టుల భర్తీ

ఆసిఫాబాద్‌రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది కొరతను తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసు కుంటోంది. ఐదేళ్లలోపు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యను అందిచండంలో అంగన్‌వా డీలది కీలకపాత్ర. దాంతో పాటే బాలింతలు, గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిం చడం ద్వారా తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా చేసి శిశు మరణాలు తగ్గించడం వాటి లక్ష్యం. జిల్లా వ్యాప్తంగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయా పోస్టులు పెద్ద మొత్తంలో ఖాళీగా ఉండడంతో అనుకున్న లక్ష్యం నేరవేరడంలేదు. ఏళ్లగా ఇదే పరిస్థితి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో అటు కేంద్రాలు బాగు పడడంతో పాటు ఇటు నిరుద్యోగులకు ఉపాధి లభించనుంది.

● జిల్లాలో 973 కేంద్రాలు..

కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని 15 మండలా ల్లోని 335 గ్రామ పంచాయతీలలో మొత్తం 973 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఈ కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నారు. జిల్లాలో 126 అంగన్‌వాడీ టీచరు పోస్టులు, 397 అయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవల మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఫైల్‌పై సంతకం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక జిల్లాల వారీగా కలెక్టర్ల ఆధ్వర్యంలో ఉద్యోగ నోటిఫికేషన్ జారీ చేయాలని ప్రభుత్వం యోచిస్తోందని చెబుతున్నారు.

● ఎన్నికల కోడ్ ముగియగానే..

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగి యగానే జిల్లాల వారీ గా ఖాళీల భర్తీకి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నోటిఫికేష న్లు వెలవడనున్నట్లు సమాచారం. గతంలో అంగన్‌వా డీ టీచర్ పోస్టులకు పదో తరగతి పాసై ఉంటే సరిపోయేది. కానీ ప్రస్తుత్తం కేంద్రం జారీ చేసిన నూతన మార్గదర్శకాల ప్రకారం టీచర్‌తో పాటు హెల్పర్లకు కనీసం ఇంటర్ ఉత్తీర్ణత పొంది ఉండాలి. ఈ క్రమంలో ఇంటర్ పాసై ఆర్థిక ఇతర కారణాల వల్ల విద్యను నిలిపి వేసిన వారికి ఊరట కలుగనుంది. పోస్టుల ఎంపిక కూడా కలెక్టర్ స్థాయిలోనే ఉండనున్నట్లు తెలిసింది. వయస్సు 18 నుంచి 35 ఏళ్లగా నిర్ణయించారు. దీంతో దరఖాస్తులు చేసుకోనున్నారు.

ప్రభుత్వానికి నివేదించాం..

\- భాస్కర్, జిల్లా సంక్షేమాధికారి



జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న టీచర్, అయా పోస్టుల వివరాలను ఇది వరకే ప్రభు త్వానికి నివేదిక అందజేశాం. జిల్లాలో 126 అంగన్ వాడీ టీచరు పోస్టులు, 397 అయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే నిబంధనల మేరకు పోస్టులు భర్తీ చేస్తాం.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు



వాంకిడిలో హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న సిబ్బంది

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 20 వరకు జనరల్ విద్యార్థులకు పరీక్షలు కొనసాగనున్నాయి. 25వ తారీఖు వరకు ఒకేషనల్ విద్యార్థులకు పరీక్షలు జరగనున్నాయి. జిల్లా వ్యాప్తంగా 10,043 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే ఇంటర్మీడియట్ బోర్డు ఈ సారి ప్రత్యేకంగా హాల్ టికెట్లను కాలేజీలో నుంచి కాకుండా నేరుగా రిజిస్ట్రేషన్ మొబైల్ నంబర్‌కు లింకు పంపించి డౌన్‌లో చేసుకునే విదానాన్ని అమల్లోకి తీసుకు వచ్చింది. ఇదే సందర్భంలో విద్యార్థుల్లో ఉన్న ఒత్తిడి తగ్గించడంతో పాటు వారు పరీక్షకు పూర్తి స్థాయిలో సన్నద్ధం అయ్యే విధంగా మొబైల్ ఫోన్లకు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యూకేషన్ ఆధ్వర్యంలో సంక్షిప్త సందేశాలను పంపించి శుభాకాంక్షలు తెలిపారు. పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించా లంటూ సందేశాలు పంపించారు. విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపే ప్రయత్నం చేశారు. హాల్ టికెట్లపై క్యూఆర్ కోడ్ ఇచ్చిన అధికారులు దాంతో సెంటర్‌తో పాటు ఎటువంటి వస్తువులు సెంటర్‌కు తీసుకు వెళ్లాలనే విషయాన్ని కూడా తెలియచేశారు. జిల్లా కేంద్రంలోని ఐదు సెంటర్లలో అధికారులు మంగళవారం ఏర్పాట్లు పూర్తి చేశారు.

బుద్ద విహార్‌ను బౌద్ధులకు అప్పగించాలి

వాంకిడి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : బిహార్ రాష్ట్రంలోని బుద్దవిహార్‌ను బౌద్ధులకు అప్పగించాలని మంగళవారం స్థానిక తహసీల్ కార్యాలయంలో గిర్దావర్ మాజీద్‌కు బౌద్ధ భిక్షువులు వినతిపత్రాం అందజేశారు. ఈ సందర్భంగా అఖిల బౌద్ధ మహాసభ భిక్షు సంఘం ప్రధానకార్యదర్శి భదంతే భంతే ధమ్మసారథి, బీఎస్‌ఐ జిల్లా అధ్యక్షుడు మహోల్‌కార్ అశోక్ మాట్లాడారు. బౌద్ధుల వారసత్వ సంపదను అక్రమంగా బ్రాహ్మణులు అనుభవిస్తున్నారని చెప్పారు. వెంటనే బౌద్ధుల అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినేష్ ఉప్రె, ఎస్ఎస్‌డి జిల్లా ఇన్‌చార్జి దుర్గం సందీప్, అంబెద్కర్ సంఘం నాయకులు దుర్గం హంసరాజ్, రాజేంద్రప్రసాద్, విజయ్, హిరిషన్, విఠల్, సురేందర్, బలవంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు కనీస వేతనం చెల్లించాలి



కూలీలతో మాట్లాడుతున్న ముంజం ఆనంద్

కాగజ్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధిహామీ కూలీలకు కనీస వేతనం చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ డిమాండ్ చేశారు. మండలంలోని దరిగాం ఎన్టీవోస్ కాలనీలో మంగళవారం ఉపాధి కూలీలు చేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు కనీస కూలీ కూడ పడటం లేదన్నారు. ఒక వైపు ధరలు పెరుగుతున్నాయని చెప్పారు. మరో వైపు కూలీ ధరలు పెరుగక పోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుత్ లైన్‌మెన్ల సేవలు సేవలు అభినందనీయం

రెబ్బెన, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ లైన్‌మెన్ల సేవలు అభినందనీయమని ఏఈ ఇమ్రాన్ అన్నారు. మంగళవారం లైన్‌మెన్ డేను పురస్కరించుకొని పలువురిని పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది మారుమూల గ్రామాల్లో 24 గంటల పాటు సేవలను అందిస్తున్నారని చెప్పారు. కరెంటు సరఫరాలో అంతరాయం లేకుండా పని చేస్తున్న వీరి సేవలు ప్రశంసనీయని అభినందించారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

కెరమెరి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో పలువురు లైన్‌మెన్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ఏఈ రమేష్, లైన్‌మెన్‌లు కుమారస్వామి, అలామ్, సన్మాన్‌రావు, జెఎల్ఎం మోహన్, రంజిత్, రవీందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల పరిశీలన

కాగజ్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను ఎంపీడీవో రమేశ్ మంగళవారం పరిశీలించారు. మండలంలోని దుర్గానగర్ ప్రభుత్వ పాఠశాలను, శాంతిని కేతన్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తాగునీటి వసతి, ఇతర్రాత సౌకర్యాలు కల్పించామని సూచించారు. ఆయన వెంట కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.

బీజేపీ విజయంతో కాంగ్రెస్ నాయకుల బేజార్



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం

ఆసిఫాబాద్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించడంతో కాంగ్రెస్ నాయకులు జేజారవుతున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, సీనియర్ నాయకుడు మాజీ జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ మద్దతు తెలిపిన అభ్యర్థి కొమురయ్య విజయం అందరిదన్నారు. ఈ విజయానికి కారణమైన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మురళీ, విశాల్, మల్లికార్జున్, పెంటయ్య, ప్రసాద్‌గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.

బెజ్జూరు (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొమురయ్య విజయం సాధించడంతో మంగళవారం బీజేపీ నాయకులు బెజ్జూరు మండల కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, రాజారాం, శ్యాంసుందర్, రాకేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

లింగాపూర్ (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కొమురయ్య విజయం సాధించ డంతో బీజేపీ మండల అధ్యక్షుడు ఆడే సురేష్, రాథోడ్ రమేశ్, మాజీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండలలోని నాయకులు, కార్యకర్త లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రయోగాలపై దృష్టి సారించాలి

కాగజ్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సైన్స్‌పైనే మానవుడి మనుగడ ఆధారపడి ఉదని కాకతీయ విశ్వ విద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ రామస్వామి అన్నారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఆఫ్ సైన్స్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమ్మె ఆధ్వర్యంలో మంగళవారం సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్లు ఎస్ రామస్వామి, కిషన్ మాట్లాడుతూ దేశంలో సైన్స్‌లో అనేక ప్రయోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రయోగాల వల్లే ప్రస్తుతం ఆధునాతన వసతులు అందుబాటులోకి వస్తున్నాయని చెప్పారు. విద్యార్థుసైతం కొత్త ప్రయోగాలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి లక్ష్మీనరసింహం, అకాడమిక్ కోఆర్డినేటర్ డి జనార్దన్, అధ్యాపకులు ఎం రాజేశ్వర్, శారద, దేవేందర్, రోజుమేరి, ఆర్ కృష్ణవేణి, బివెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను అదుపులోకి తీసుకోవడం సరికాదు

కాగజ్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ వేతనాలు చెల్లించాలని హైదరాబాద్‌లో వినతిపత్రం అందజేసేందుకు వెళుతున్న అంగన్‌వాడీల కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడం సరికాదని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

లింగాపూర్, (ఆంధ్రజ్యోతి): అంగన్ వాడీ కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలి వెళ్లకుండా ఏఎస్సై గంగన్న ఆధ్వర్యంలో అ దుపులోకి తీసుకున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు వెళ్తున్నామని, పోలీసులు అ దుపులోకి తీసుకోవడం సరికాదని తెలిపారు.

భోజనంలో మెనూ పాటించాలి

కెరమెరి, మార్చి 4(ఆంధ్రజ్యోతి): సంక్షేమ హాస్టళ్లలో భోజనంలో మెనూ పాటించాలని ఎంఈవో ప్రకాష్ అన్నారు. మంగళవారం ఆయన జోడేఘాట్‌లోని ఆశ్రమ పాఠశాలను సందర్శించి మెనూ పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అనంతరం చిన్నపాట్నాపూర్, పెద్దపట్నాపూర్ టీడబ్ల్యూపీఎస్ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా సబ్జెక్టు ఉపాధ్యాయులు దృష్టి సారించాలని గిరిజన సంక్షేమ శాఖ డీడీ రమాదేవి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు బోధి చే సబ్జెక్టు టీచర్లకు ఒక రోజు నిర్వహిస్తున్న శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్, పీవో పరిరక్షణలో సోమ, మంగళవారాల్లో పదో తరగతి బోధన సిబ్బందికి మధ్యంతర శిక్షణ నిర్వహించినట్లు తెలిపారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో గత నవంబరు నెల నుంచి వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నామని చెప్పారు. రోజువారీగా ప్రిపరేషన్, స్లిప్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. వెనకబడ్డ విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏపీఎంవో ఉద్దవ్, కోర్సు డైరెక్టర్‌లు కృష్ణారావు, రవీందర్, డీఎస్ఓ మీనారెడ్డి, ఏటీడీవో చిరంజీవి తదితరులు ఉన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

బెజ్జూరు, మార్చి 4(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కుంటలమానేపల్లి ఆశ్రమ పాఠశాలలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోషల్‌మీడియా, సైబర్‌నేరాలపై జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. సైబర్ బారిన పడితే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. వెంటనే చర్యలు తీసుకుటామని తెలిపారు. అనంతరం కళాబృందంచేత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు రోహిత్, శ్రీనివాస్, రజిత తదితరులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి స్పందన

కాగజ్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. ఈ సందర్భంగా కొత్తపల్లి వెంకటక్ష్మీచంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ అనిత మాట్లాడుతూ వైద్య శిబిరానికి 56 మంది రాగా ఇందులో 36 మంది శస్త్ర చికిత్స అవసరమని నిర్ధారించినట్లు చెప్పారు. వీరికి త్వరలోనే లయన్స్ క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి శాఖ వారి ఆధ్వర్యంలో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వెంకటేష్, శ్రీనాథ్, క్యాంపు ఇన్‌చార్జి గోపి పాల్గొన్నారు.

Best of Luck
నేడు Inter వార్షిక పరీక్షలకు హాజరవుతున్న
విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి
ఉన్నత శిఖరాలను అధిరోహించాలని
కోరుకుంటూ... విజయీ భవ
వివేకానంద
డిగ్రీ కళాశాల
కాగజ్‌నగర్
వివేకానంద
జూనియర్ కళాశాల
కాగజ్‌నగర్

కాంటిజెంట్ వర్కర్ సేవలు అభినందనీయం

బెజ్జూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సామాజిక ఆసుపత్రిలో కాంటిజెంట్ వర్కర్‌గా 35 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ముస్తాక్ హుస్సేన్ సేవలు అభినందనీయమని డాక్టర్ అవినాష్ అన్నారు. పదవీ విరమణ సందర్భంగా మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఫార్మసిస్టు అయేషా, పీహెచ్ఎన్ కమల, ల్యాబ్ టెక్నీషియన్ రాజు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

దహెగాం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): లగ్గాం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం ఎస్సై రాజు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహదారులు లైసెన్సులు, పత్రాలు కలిగి ఉండాలని సూచించారు.

పనులను వేగవంతం చేయాలి



ఇందిరమ్మ నమునా గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీపీవో భిక్షపతిగౌడ్

సిర్పూర్(టి), మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ నమునా గృహం నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డీపీవో భిక్షపతిగౌడ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఐదు లక్షల రూపాయలతో చేపడుతున్న ఇందిరమ్మ గృహం, వార సంతలో నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ పరిశీలించారు. పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో సత్యనారాయణ, ఈవో తిరుపతి తదితరులు ఉన్నారు.

'వ్యక్తిగత ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

కాగజ్‌నగర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఫేస్‌బుక్‌లో వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఆర్శీ శివ డిమాండ్ చేశారు. స్థానికంగా మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని రోజుల క్రితం ఫేస్‌బుక్‌లో సిర్పూరు ఎమ్మెల్యేపై పట్టణానికి చెందిన కొంత మంది వ్యక్తి గత ఆరోపణలు చేయడాన్ని ఆయన తప్పుబట్టారు. బాధ్యులపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సదా మీ సేవలో ఆంధ్రజ్యోతి
అ చిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతికి
చందాదారులు గా చేరాలనుకుంటున్నారా!
అయితే దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితె చాలు
మా సిబ్బంది తక్షణం వచ్చి మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు.
పత్రిక పంపిణిలో మీకు ఏమైనా అసౌకర్యం
ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు
మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు
మంచిర్యాల : 94929 68431
బెల్లంపల్లి : 77806 58811
కుమ్రంభీం ఆసిఫాబాద్ : 84639 54674
C.O : 99854 11276
ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

ఈతకు వెళ్లి ఒకరి మృతి



సత్యనారాయణ(ఫైల్)

లక్సెట్టిపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ముల్కల్లగూడెంకు చెందిన ముల్కల్ల సత్యనారాయణ(44) అనే వ్యక్తి మంగళవారం ఈత రాక గోదావరిలో నీట మునిగి చనిపోయినట్లు ఎస్సై సతీష్ తెలిపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సత్యనారాయణ మంగళవారం గోదావరి స్నానానికి వెళ్లగా అందులో నీరు ఎక్కువగా ఉండడంతో మునిగిపోయాడు. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈతగాళ్లను పిలిపించి మృతదేహాన్ని బయటకు తీపించారు. సత్యనారాయణ కాగజ్‌నగర్‌లోని ఎస్సీ వసతి గృహంలో వాచ్‌మన్‌గా పనిచేస్తున్నాడు. సత్యనారాయణకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య సుమలత ఫిర్యాదు మేరకు ఎస్సై-2 రామయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ రహదారిపై కారు, లారీ ఢీ
ఛత్తీస్‌గఢ్ వాసి మృతి



నుజ్జునుజ్జయిన కారు

నస్పూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): నస్పూర్- ఆసిఫాబాద్ జాతీయ రహదారి-363పై మంగళవారం మధ్యాహ్నం సీసీసీ నస్పూర్ వద్ద కారు- కంటెయినర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న భూపేందర్ సింగ్ (41) మృతి చెందినట్లు ఎస్సై నెల్కి సుగుణాకర్ తెలిపారు. మంద మర్రి వైపు వెళుతున్న కారు వేగంగా ప్రయాణిస్తూ అదుపు తప్పి డీవైడర్‌ను ఢీకొని పల్టీలు కొట్టి అటువైపు నుంచి కంటెయినర్ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న వ్యక్తి కారులో చిక్కుకుని గాయాలపాలై మృతి చెందాడు. ప్రమాద ఘటన విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడకు చేరుకుని కారులో చిక్కుకున్న మృతదేహాన్ని బయటకు తీసి మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి ఛత్తీస్‌గఢ్‌కు చెందిన భూపేందర్ సింగ్‌గా గుర్తించినట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ సభ్యులు రావాల్సి ఉన్నదన్నారు. నుజ్జు నుజ్జు అయిన కారు శిథిలాలను నేషనల్ హైవే ఆథార్టీ రెస్క్యూ బృందాలు ఎక్స్‌కవేటర్ సహాయంతో తొలిగించాయి.

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన
ఇసుక నిల్వలు సీజ్



ఇసుక నిల్వలను సీజ్ చేస్తున్న అధికారులు

దండెపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): దండెపల్లి మండలం గుడిరేవు గ్రామ శివారులో అక్ర మ ఇసుక నిల్వలను అధికారులు సీజ్ చేసారు. ఈనెల 3వ తేదీన 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'ఇసుక అక్రమ తరలింపు' అనే వార్తకు అధికారులు స్పందించారు. మంగళవారం రెవెన్యూ, మైనింగ్, పోలీస్ మూడు డిపార్టుమెంట్లుకు చెందిన అధికారులు సంయుక్తంగా దాడులు జరిపి సుమారు 110ట్రాక్టర్ ట్రిప్పుల అక్రమ ఇసుక కుప్పలను గుర్తించి వాటిని సీజ్ చేసి ఉన్నతాధికారులకు నివేదికను పంపించినట్లు అధికారులు వెల్లడించారు. ఈదాడిలో మండల గిర్ధావర్, భూమేష్‌తో పాటు మైనింగ్ అధికారి రాజేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రేషన్ బియ్యం స్వాధీనం

తాండూర్, మార్చి4 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా తాండూర్ బోయపల్లి బోర్డు వద్ద మంగళవారం ఆటో ట్రాలీలో అక్రమంగా తరలిస్తున్న 30క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాజుకుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బోయపల్లి నుంచి తాండూర్ వైపు ఆటోలో అక్రమంగా పీడీఎస్ బియ్యాన్ని తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అదుపులోకి తీసుకున్నవారిలో దుర్గం శ్రీకాంత్, బుల్లి చందు, కనుగుల తిరుపతిల ఉన్నారు. గోవిందుల శ్రీనివాస్ పరారీలో ఉన్నాడు. వీరిని తాండూర్‌పోలీసు స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు.

రోడ్డున్నా.. బస్ రాదు

- పలు గ్రామాలకు ఆర్టీసీ సేవలు కరువు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థుల వినతి



ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం ఇస్తున్న బాబాపూర్ గ్రామస్థులు (ఫైల్)

చింతలమానేపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పలు చోట్ల గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రోడ్డు సౌకర్యం ఉన్నప్పటికీ ఆర్టీసీ బస్సులు మాత్రం అందడం లేదు. రోడ్డు సౌకర్యం ఉన్న ప్రతీ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని చెబుతున్న అధికారుల మాటలు ఆచరణకు నోచుకోవడం లేదు. మారుమూల మండలమైన చింతలమానేపల్లి మండలం లోని పలు గ్రామాల ప్రజలకు ఆర్‌టీసీ సేవలు అందడం లేదు. మరి కొన్ని గ్రామాల ప్రజలకు బస్ సౌకర్యం కల్పిస్తున్న అధికారులు ప్రయాణికులు కూర్చునేందుకు వీలుగా బస్ షెల్టర్లను ఏర్పాటు చేయలేదు. బస్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక ఆయా గ్రామాల ప్రజలు గంటల తరబడి వేచి చూస్తున్నారు. హోటళ్ల సమీపంలో కూర్చుని బస్ కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.

చింతలమానేపల్లి మండల కేంద్రంలో బస్‌లు ఆగేందుకు, ప్రయాణికుల సౌకర్యార్థం కోసం ప్రయాణ ప్రాంగణం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగానే ఉంది. దీంతో ఆయా గ్రామాల నుంచి వచ్చిన ప్రయాణికులు సమీపంలోని హోటల్ ఎదుట కూర్చుని బస్‌ల రాక కోసం ఎదురు చూస్తారు. చింతలమానే పల్లి మండల కేంద్రం నుండి గూడెం, దిందా గ్రామా లకు బస్ సౌకర్యం ఉన్నప్పటికీ కర్జెల్లి, కేతిని, చిత్రామ, గ్రామాలు అటవీ సమీప గ్రామాలు కావడంతో ఎక్క డా బస్ షెల్టర్లను ఏర్పాటు చేయలేదు. బస్సులు లేకపోవడంతో ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న మహాలక్ష్మి పథకానికి నోచుకోవడం లేదు.

కాలినడకనే విద్యార్థులు..

పాఠశాలలు, కళాశాలలకు వెళ్తున్న విద్యార్థులు ఆ సమయాల్లో బస్సులు లేకక పోవడంతో కాలినడకనే ఇళ్లకు చేరుతున్నారు. మండలంలోని గంగాపూర్, కోర్సినీ, బూరెపెల్లి, బాబాపూర్ తదితర గ్రామాల ప్రజలకు కనీసం బస్ సౌకర్యమే లేదు. ఇక్కడ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో కాలి నడకన రవీంద్రనగర్ వరకు చేరుకొని రవీంద్రనగర్ నుంచి సమయానికి బస్ సౌకర్యం ఉంటే బస్‌లో కౌటాల కళాశాలకు వెళ్తారు. కళాశాల ముగించుకొని తిరిగి రవీంద్ర నగర్‌కు చేరుకుంటున్న విద్యార్థులు గంగాపూర్‌కు కాలినడకననే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. గంగాపూర్, కోర్సినీ, బూరెపెల్లి తదితర గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని ఆ గ్రామాల ప్రజలు ఏళ్లతరబడి కోరుతున్నా పట్టించుకోవడం లేదు.

గతంలో ఒక్కరోజు హడావుడిగా ఈ రూట్లో బస్ సౌకర్యం కల్పించినా.. అది కొన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. అలాగే మండ లంలోని కొత్తగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ లైన హేటిగూడ, కోయపెల్లి, లంబాడిహెట్టి గ్రామాలకు కూడా బస్ సౌకర్యం లేదు. దీంతో మండల ప్రజలు పట్టణ ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రైవేటు వాహనాలను ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోవాల్సిన దుస్థితి నెల కొంది. ఇకనైనా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలకు ఆర్‌టీసీ సేవల్లో ఇబ్బందులు లేకుండా చూడాలని, బస్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి..



రైతు రామయ్య, బాబాపూర్

బాబాపూర్, గంగాపూర్, కోర్సిని, బూరెపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి. బస్సులు లేక పోవడంతో ప్రజలు ఆటోల్లో రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఆర్‌టీసీ బస్సులు సమయానుకూలంగా వేస్తే పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థుల కు ఉపయోగకరంగా ఉంటుంది. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.

అధికారులు చర్యలు తీసుకోవాలి..



మైదం కోటేష్, బాబాపూర్

గ్రామాలకు బస్సులు వేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆర్‌టీసీ బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ప్రైవేటు వాహనాల్లోనే పరిమితికి మించి వెళ్లాల్సి వస్తోంది. దీంతో ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. అధికారులు ప్రతీ గ్రామానికి బస్సు వేయాలి.

రేషన్ బియ్యం రవాణాను అడ్డుకుంటున్నాం

ఎస్సై కమలాకర్



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు తీసుకుంటున్న చర్యలు ఏంటి?

ఎస్సై: రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తు న్నాం. ఒకే వ్యక్తి మూడు సార్లు బియ్యం సరఫరా చేస్తూ పట్టుబడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: ఆరు నెలల వ్యవధిలో ఎన్ని కేసులు చేశారు?

ఎస్సై: ఆరు నెలల కాలంలో 327 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నాం. 30 మందిని బైండ వర్ చేశాం. ఈ కేసుల్లో 12 మందిని 14 రోజుల పాటు రిమాండ్‌కు పంపించాం.

ఆంధ్రజ్యోతి: గుడుంబా, నాటు సారా తయారీ దారులపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఎస్సై: బాధ్యులపై కేసు నమదు చేసి జైలుకు తరలించాం. అక్రమంగా మహారాష్ట్ర నుంచి తయారీ కేంద్రాలకు రవాణా అవుతున్న 11 టన్నుల బెల్లం, 240 దేశాదారు. 40 లీటర్ల గంజాయిని సీజ్ చేశాం. అక్రమంగా పశువుల రవాణాపై దృష్టి సారించాం. యువత వ్యవసరాల బారిన పడొద్దని అవగాహణ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి)

పేదలకు సేవ చేయడమే లక్ష్యం



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బెజ్జూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పేదలకు సేవ చేయడమే తమ లక్ష్యమని జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్ టిబ్రేవాల్ అన్నారు. మండల కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం ఆవరణలో మంగళవారం అటవీ శాఖ, బెల్లంపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారు మూల గ్రామాల్లోని పేద ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు చేసుకోవడం కష్టంగా ఉందన్నారు. దీంతో తామే గ్రామాల్లో పేదలకు స్థానిక వైద్య సవలు అందించాలన్న ఉద్దేశ్యంతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో నెలకు ఒక గ్రామాన్ని ఎంపిక చేసి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. బెజ్జూరులో రెండు రోజుల పాటు మెగా వైద్య శిబిరం కొనసాగుతుందని, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో సుశాంత్ సుఖదేవ్, రేంజ్ అధికారి ముసవీర్, డిప్యూటీ రేంజ్ అధికారి శ్రావణ్‌కుమార్, సింగరేణి ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ మధు, వైద్యులు రాధాకృష్ణ, స్టాలీన్‌బాబు, శ్రీదేవి పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

- వివరాలు వెల్లడించిన సీఐ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు

పెంచికలపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లోడ్‌పల్లి గ్రామానికి చెందిన గుర్లె లలితను హత్య చేసిన ఆమె భర్త గణేశ్‌ను అరెస్టు చేసినట్లు కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో హత్య సంఘటన వివరాలను వెల్లడించారు. ఈ నెల 3న లోడ్‌పల్లి శివారులోని మామిడి తోటలో గుర్లె లలిత(35) హత్యకు గురైందన్నారు. ఆమె తల్లి సోనులే తానక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. లలిత భర్త గణేశ్ పరారీలో ఉండగా అతడిని బుధవారం ఎల్కపల్లి బస్టాండ్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. విచారణలో నేరస్తుడు తన భార్యపై అనుమానంతో చంపాలని నిర్ణయించుకు న్నాడని అన్నారు. ఈ నెల 2న రాత్రి ఆమెతో గొడవ పెట్టుకుని ఇష్టం వచ్చినట్లు కొట్టాడని తెలిపారు. లలిత ఎదురు తిరగడంతో భార్యను చంపాలని గణేశ్ నిర్ణయించుకున్నాడని అన్నారు. చేనులో నుంచి ఇంటికి వెళ్దామని చెప్పి లలితను మామిడి చెట్టు కిందకు వెళ్లగానే ఒక్క సారిగా దాడి చేయగానే కింద పడి పోయిందని తెలిపారు. అనంతరం గణేశ్ తన మెడలో ఉన్న టవల్‌ను తీసి ముఖంపై అదిమి పెట్టాడని చెప్పారు. దీంతో లలిత ఊపిరి అడక చనిపోయిందని తెలిపారు. లలితను హత్య చేసిన కేసులో నిందితుడైన ఆమె భర్త గణేశ్ నుంచి టవల్ స్వాధీన పర్చుకొని అతడిని అరెస్టు చేసినట్లు తెలిపారు. కేసును ఛేదించేందుకు కృషి చేసిన ఎస్సై కొమురయ్యను, పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.

ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలి

వాంకిడి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని జైత్‌పూర్ పంచాయ తీలోని బోర్దా ఆవాసంలోని ప్రభుత్వం ద్వారా మంజూరు అయిందిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. లబ్ధిదారులు త్వరగా నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శరణ్య, ఏఈ రత్నం పాల్గొన్నారు.

సుదర్శన హోమం

కాసిపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంలో మంగళవారం సుదర్శన హోమంను వేద పండితులు నిర్వహించారు. వచ్చే నెలలో జరిగే సీతారాముల కళ్యాణానికి ముందుస్తుగా సుదర్శన హోమంను సిద్ధం తిరుపతి-జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు పుస్కూరి శరత్‌చందర్‌రావు-వినోదలక్ష్మీ దంపతులతో పాటు ఆలయ పూజారులు కమలాకరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

చోరీ కేసులో ఒకరికి రెండేళ్ల జైలు శిక్ష

మంచిర్యాలక్రైం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోరీకి పాల్పడిన బొప్పు శ్రీనివాస్‌కు జ్యూడిషియల్ ఫస్టుక్లాస్ మెజిస్ట్రేట్ మహ్మద్ అసదుల్లా షరీఫ్ రెండు సంవత్సరాల జైలు శిక్షను విధించినట్లు హాజీపూర్ ఎస్ఐ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గుడిపేట గ్రామానికి చెందిన తిప్పని సత్తయ్య ఇంటిలో బంగారం దొంగతనం చేసినందుకు గాను కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. విచారణ అధికారి టి. శ్రీనివాస్, ఎస్ఎల్‌టీ కొట్టే అజయ్, పీపీ సురేశ్, కోర్టు కానిస్టేబుల్ దేవేందర్, కోర్టు లైజనింగ్ అధికారి సిహెచ్. వెంకటేశ్వర్లు సాక్షులను ప్రవేశపెట్టగా నేరం రుజువుకావడంతో వెంకటరావుపేటకు చెందిన శ్రీనివాస్‌కు రెండు సంవత్సరాలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ సురేశ్ తెలిపారు.

వరి పంట పరిశీలన

కాసిపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ధర్మారావు పేటలోని ఊర చెరువు కింద సాగవుతున్న వరి పంటలను మంగళవారం మండల వ్యవసాయా ధికారి ప్రభాకర్ పరిశీలించారు. యాసంగి వరి పంటలో కాండం తొలిచే పురుగు ఆశించి పంటను దెబ్బతీస్తుందని, దీని నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



మహిళల అభ్యున్నతికి సింగరేణి కృషి



మాట్లాడుతున్న సేవా సమితి అధ్యక్షురాలు సుమిదశ్రీనివాసులు

జైపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): మహిళల అభ్యున్నతికి సింగరేణి సంస్థ కృషి చేస్తుందని సేవా సమితి అధ్యక్షురాలు సుమిదశ్రీనివాసులు అన్నారు. జైపూర్‌లోని ఎస్టీపీపీలో సింగరేణి సేవా సమితి సభ్యురాళ్లతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మహిళల సాధికారతకు వారిలోని నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి సింగరేణి సేవా సమితి ఎల్లవేళలా తోడ్పడుతుందన్నారు. ఈ నెల 8న మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్టీపీపీలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు, గృహిణిలకు, సేవా సమితి సభ్యురాళ్లకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే అత్యుత్తమ సేవలందించిన మహిళలను సన్మానించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఆటల పోటీల్లో గెలుపొందే మహిళలకు మహిళా దినోత్సవం రోజున బహుమతులు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు ఠాకూర్ మోహన్‌సింగ్, లేడీస్ క్లబ్ సెక్రటరీ స్రవంతి వేణుగోపాల్, సేవా సమితి కోఆర్డినేటర్ చిలుక అరుణ తదితరులు పాల్గొన్నారు.

జీఎంకు సన్మానం

రెబ్బెన/తాండూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఎంవిజయభాస్కర్ రెడ్డిని సింగరేణి సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్(గోలేటి) సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా సివిల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు ముక్కు గోపికృష్ణారెడ్డి, ఆది శ్రీనివాస్ రావు, ముత్యాల పైడిధర్, రామగౌని మహిధర్‌గౌడ్, అల్లాడి రాజేష్, సాగర్‌గౌడ్, రాజేష్, కిరణ్, రమేశ్, సంతోష్, సుధాకర్ కాంట్రాక్టు సూపర్‌వైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి

- కార్మిక సంఘాల నాయకుల డిమాండ్
- నేడు సీఎండీ స్థాయి స్ట్రక్చరల్ సమావేశం

శ్రీరాంపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ సమస్యల పరిష్కారించాలి యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి. సింగరేణిలో ఉద్యోగులు సమస్యల పరిష్కారానికి స్ట్రక్చరల్ సమావేశాలు ప్రముఖ పాత్ర పోషిస్తాయి. ఇవి గనిస్థాయి, ఏరియా స్థాయి, జీఎం స్థాయి, డైరెక్టర్ స్థాయి, సీఎండీ స్థాయిలో ఉంటాయి. గతేడాది నవంబర్ 28న డైరెక్టర్(పా)తో నిర్మాణాత్మక సమావేశం నిర్వహించగా, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఇందులో పాల్గొని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లింది. వాటిలో కొన్నింటి పరిష్కారానికి హామీ పొందారు. అందులో ప్రస్తావించిన అంశాలపై ఇంతవరకు ఉత్తర్వులు రాలేదు. ఈ తరుణంలో బుధవారం నిర్వహించే సీఎండీ స్థాయి స్ట్రక్చరల్ సమావేశంలో పలు సమస్యల ప్రస్తావనకు, వాటి పరిష్కారానికి కృషి చేయాలని యూనియన్ పట్టుదలతో ఉంది.

పలుమార్లు వాయిదా..

సీఎండీ స్థాయి స్ట్రక్చరల్ సమావేశం పలుమార్లు వాయిదా పడింది. ఈ ఏడాది జనవరి 27న సీఎండీతో స్ట్రక్చరల్ సమావేశం ఉన్నట్లు గుర్తింపు సంఘానికి సమాచారం అందింది. కానీ వాయిదా పడింది. అలాగే ఫిబ్రవరి 5న ఏర్పాటు చేశామని యాజమాన్యం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీకి సమాచారం ఇచ్చింది. కానీ అనూహ్యంగా ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో కోడ్ పేరిట సమావేశం నిర్వహించలేదు.

2018 నుంచి..

సీఎండీ స్థాయి స్ట్రక్చరల్ సమావేశం 2018 నుంచి నిర్వహించలేదు. దీంతో కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. ఏఐటీయూసీగా గుర్తింపు సంఘంగా గెలిచిన తరువాత 9 నెలల పాటు వారికి గుర్తింపు పత్రం అందలేదు. దీంతో యాజమాన్యంతో స్ట్రక్చరల్ సమావేశాలు జరుగలేదు. గుర్తింపు పత్రం ఇచ్చిన తరువాత ఏఐటీయూసీ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చింది. ఈ కారణంగా గతేడాది నవంబరు 28న డైరెక్టర్(పా) స్థాయి 50వ స్ట్రక్చరల్ సమావేశం జరిగింది. అందులో పలు అంశాలను ప్రస్తావించారు. పరిష్కారానికి హామీ కూడా పొందారు. కానీ అమలుకు ఉత్తర్వులు రాలేదు. దీంతో సింగరేణి ఉద్యోగుల్లో నైరాశ్యం నెలకొంది. పైగా ప్రతిపక్ష యూనియన్లు సమస్యలను ప్రస్తావిస్తూ గుర్తింపు సంఘంపై ఎదురుదాడి చేస్తున్నాయి. దీంతో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.

ఓసీపీని సందర్శించిన జీఎం

శ్రీరాంపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంపూర్ ఓసీపీని ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్ మంగళవారం సందర్శించారు. ఉత్పత్తి, ఉత్పాదకత గురించి ఉద్యోగులతో మాట్లాడారు. వారి సంక్షేమంపై అధికారులను వాకబు చేశారు. ఆయన స్వయంగా టిఫిన్ చేసి క్యాంటీన్‌లో ఉద్యోగులకు అందిస్తున్న అల్పాహారం ఎలా ఉందో తెలుసుకున్నారు. కొందరు ఉద్యోగులు తమ సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఓసీపీ పీవో శ్రీనివాస్, మేనేజర్ బ్రహ్మజీరావు, ఇంజనీర్ నాగరాజు, సంక్షేమాధికారి శంకర్, ఏఐటీయూసీ సంయుక్త కార్యదర్శి చంద్రమోహన్, జీఎం చర్చల ప్రతినిధి బుచ్చయ్య, ట్రేడ్స్‌మెన్ ఉపాధ్యక్షుడు నాగభూషణం, పిట్ కార్యదర్శి మోతె లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.

సింగరేణిలో విద్యాభివృద్ధికి పెద్దపీట



మొక్కలు నాటుతున్న ఎడ్యుకేషనల్ సెక్రటరీ శ్రీనివాస్

మందమర్రిటౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మిక, కార్మికేతర పిల్లల విద్యాభివృద్ధికి యాజమాన్యం పెద్దపీట వేస్తున్నామని సింగరేణి ఎడ్యుకేషనల్ సెక్రటరి శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి పాఠశాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లా డుతూ సింగరేణి సీఎండీ బల్‌రాం ఆదేశాల మేరకు సింగరేణి విద్యా సం స్థలను అత్యుత్తమంగా తీర్చిదిద్దడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. సింగరేణి విద్యా సంస్థల్లో 9పాఠశాలలు, ఒక మహిళ జూ నియర్ కళాశాల, డిగ్రీకళాశాల, పీజీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పా టు చేశామని తెలిపారు. వీటిలో7,642 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో నస్పూర్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ నర్సింహస్వామి, సీసీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

'అక్రమంగా కేసులు పెట్టారు'

వాంకిడి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : అటవీశాఖ అధికారులు అక్రమంగా కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాంకిడి మండలం వెల్గి గ్రామ పంచాయతీలోని రింగరీట్ గ్రామానికి చెందిన కొలాం గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో మంగళవారం పలువురు విలేకరుల ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. రింగరీట్ గ్రామానికి చెందిన కోవ రాము గ్రామ పటేల్, కోవ జంగు శనివారం పశువులను మేతకు తీసుకెళ్లి ఇంటికి వచ్చారని చెప్పా రు. అటవీశాఖ అధికారులు ఇంటికి వచ్చి మీతో మాట్లాడాలని ఆసిఫాబాద్ అటవీ శాఖ కార్యాలయానికి తీసుకువెళ్లారని చె ప్పారు. మాకు ఎలాంటి సమాచారం ఇవ్వ కుండా కేసు నమోదు చేసి జైలుకు తరలిం చారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతంలో చెట్లు నరికినందుకు కేసు నమోదు చేశామని అధికారులు చెబుతున్నారని వాపోయారు. మా భర్తలు ఎక్కడా ఒక చెట్టు కూడా నరకలేదని తెలిపారు. ఎఫ్ఆర్వో గోవింద్‌సింగ్ సర్దార్‌ను సంప్రదించగా పోడు పట్టాలో ఉన్న విస్తీర్ణం కన్న ఎక్కు వగా చుట్టు పక్కల చెట్లు నరికి సాగు చేస్తున్నందుకు ఇద్దరిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

తాండూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కన్నెపల్లి మండలం టేకులపల్లి నుంచి తాండూర్ మండలం అచ్చులపూర్‌కు అక్ర మంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను అధికారులు మంగళవారం పట్టుకున్నారు. అనుమతి లేకుండా తరలిస్తున్నందుకు 25వేల రూపాయల జరిమానా విధించారు. అనంతరం ట్రాక్టర్‌ను తాండూర్ పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు జిల్లా మైనింగ్ అధికారి జగన్ మోహన్‌రెడ్డి తెలిపారు.

మీ సేవా కేంద్రాల తనిఖీ


తనిఖీ చేస్తున్న రెవెన్యూ అధికారులు

తాండూర్, మార్చి 4(ఆంధ్రజ్యోతి): తాండూర్ మండలంలోని ఐబి బోయపల్లి బోర్డులో ఉన్న ఐదు మీ సేవా కేంద్రాలను రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ అంజన్ కుమార్ మంగళవారం తనిఖీ చేశారు. సోమవారం ప్రజావాణిలో మీ సేవ కేంద్రాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ ఆదేశాల మేరకు తనిఖీ చేశామన్నారు.

పాఠశాల సందర్శన


విద్యార్థినులతో మాట్లడుతున్న స్పెషల్ ఆఫీసర్ కల్పన

భీమారం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పరీక్షలంటే భయపడ వద్దని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని మండల స్పెషల్ ఆఫీసర్ కల్పన పేర్కొన్నారు. మంగళవారం భీమారం లోని కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు.

ఆర్థికసాయం అందజేత

దండేపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం ద్వారక గ్రామానికి చెందిన మేదరి కండాజీ అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు స్థానిక నాయకులకు సమాచారం ఇవ్వడంతో పాటు ఆయన ఆదేశాల మేరకు రఘుపతిరావు చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సభ్యులు మంగళవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల నగదును ఆర్థికసాయంగా అందజేశారు. మాజీ ఎంపీటీసీ సురేందర్, ప్రతాప్, ఉన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 9న హైద్రాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉదయం 10 గంటలకు జరిగే 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలకు పద్మశాలీలు హాజరై విజయవంతం చేయాలని జిల్లా నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

సర్వేను వేగవంతం చేయాలి

జైపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : గ్రామపంచాయతీల్లో నిర్వహిస్తున్న ఎల్‌ఆర్‌ఎస్ సర్వే పనులను వేగవంతం చేయాలని డీఎల్‌పీవో ధర్మరాణి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఎల్‌ఆర్‌ఎస్ సర్వే పనులను పరిశీలించారు. నాలుగు రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలని కార్యదర్శులకు సూచించారు.

దయచేసి వినండి
ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపండి

హైదరాబాద్, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని వేడుకోలు



బెల్లంపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. పలు రైల్వే స్టేషన్ల మీదుగా ఎన్నో ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్తున్నా అవి ఆగకపోవడంతో పక్క జిల్లాల్లోని రైల్వే స్టేషన్‌కు వెళ్లి ప్రయాణం చేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఎన్నో ఏళ్లుగా జిల్లా ప్రజల నుంచి పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని డిమాండ్ ఉన్నప్పటికీ ప్రజాప్రతి నిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో హైదరాబాద్, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులతో పాటు అదనపు ఆర్థిక భారం పడుతోంది.

ఆగని రైళ్లు..ప్రయాణికుల ఇక్కట్లు..

జిల్లాలో ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లైన మంచిర్యాల, మందమర్రి, బెల్లంపల్లి రైల్వే స్టేషన్లు ఉన్నాయి. ఈ రైల్వే స్టేషన్ల గుండా ప్రతి రోజు జిల్లా ప్రజలు వివిధ దూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తుంటారు. ముఖ్యంగా వరం గల్, కాజీపేట్, సికింద్రాబాద్ వంటి నగరాలకు రాకపోక లు సాగిస్తుంటారు. అంతేకాకుండా దూర ప్రాంతాలైన విజయవాడ, తిరుపతి, కేరళ, చెన్నై వంటి నగరాలతో పాటు నాగ్‌పూర్, న్యూఢిల్లీ వంటి ప్రాంతాలకు సైతం వెళ్తుంటారు. ప్రయాణికులకు తగిన విధంగా జిల్లా కేంద్రంలోని ఆయా రైల్వే స్టేషన్‌లలో సూపర్ ఫాస్ట్, ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగడం లేదు.

ఇందులో హైదరాబాద్ టు నిజామోద్దీన్ వెళ్లే దక్షిణ ఎక్స్‌ప్రెస్ బెల్లంపల్లి రైల్వేస్టేషన్‌లలో హాల్ట్ లేకపోవడంతో ప్రయాణికులు మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో దిగాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. అలాగే చెన్నై టు న్యూఢిల్లీ వెళ్లే గ్రాండ్ ట్రాంక్ ఎక్స్‌ప్రెస్ బెల్లంపల్లిలో హాల్ట్ లేదు. అలాగే కేరళ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, నవజీవన ఎక్స్‌ప్రెస్‌లకు సైతం బెల్లంపల్లి రైల్వే స్టేష న్‌లలో హాల్టింగ్ లేదు. అలాగే మంచిర్యాల జిల్లా కేంద్రం లోని రైల్వే స్టేషన్‌లో, బెల్లంపల్లి రైల్వేస్టేషన్లలో గరీబ్రత్, వందేభారత్ ఎక్స్‌ప్రెస్, ఏపీ ఎక్స్‌ప్రెస్, సంఘమిత్రలకు సైతం హాల్టింగ్ లేకపోవడంతో దూర ప్రాంతంలో ఉన్న రామగుండం రైల్వే స్టేషన్‌లకు వెళ్లి జిల్లాలోని ప్రయాణికులు ఎక్కాల్సిన దుస్థితి నెలకొంది.

నిత్యం వేల మంది ప్రయాణికుల రాకపోకలు..

నిత్యం జిల్లా కేంద్రంలోని పలు రైల్వే స్టేషన్ల ద్వారా వేల మంది ప్రయాణికులు సికింద్రాబాద్‌తో పాటు వివి ధ రాష్ట్రాలకు ప్రయాణం చేస్తుంటారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని పుణ్యక్షేత్రాలైన విజయవాడ, తిరుపతికి ఎ క్కువ మంది వెళ్తుంటారు. మంచిర్యాల, బెల్లంపల్లి రైల్వే స్టేషన్‌ల నుంచి నాగపూర్‌కు వేల మంది ప్రయాణిస్తుంటారు. జిల్లాలోని రైల్వే ప్రయాణికులకు ఉదయం 4గంటల నుంచి 5గంటల మధ్య ఉన్న భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్ ప్రతీ రోజు సికింద్రాబాద్ వరకు వెళ్తుంటుంది. ఈ ట్రైన్ అనంతరం మళ్లీ మధ్యాహ్నం 12గంటల తరువాత సికింద్రాబాద్‌కు ట్రైన్ ఉండంతో ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం వరకు సికింద్రాబాద్‌కు ట్రైన్ లేకపోవడంతో చేసేదేమిలేక ప్రైవేటు వాహనాలను కిరాయి తీసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీంతో ఎంతో మంది ప్రయాణికులకు ఆర్థిక భారం పడుతోంది. అలాగే వ్యాపారస్తులతో పాటు ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు నాగ్‌పూర్ వెళ్లాలన్నా స రిపడా రైళ్లు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇటీవల కాజీపేట నాగ్‌పూర్ ప్యా సింజర్ రైల్వే అధికారులు రద్దు చేయడంతో ప్రయాణి కులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా జిల్లా ప్రజా ప్రతినిధులు జిల్లాలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్‌లలో సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను నిలుపాలని దీంతో పాటు సికింద్రాబాద్ నాగ్‌పూర్‌కు ప్రత్యేక రైళ్లను కేటాయించి ప్రయాణికుల సమస్యలు పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

రైళ్లు ఆగకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా..
కొలిపాక శ్రీనివాస్, ప్రయాణికుడు బెల్లంపల్లి



ఎక్స్‌ప్రెస్, సూపర్‌ఫాస్ట్ రైళ్లు ఆగకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సికింద్రాబాద్‌కు వెళ్లాలంటే ఉదయం తరువాత మధ్యాహ్నం వరకు రైళ్లు అందుబాటులో లేవు. జిల్లా ప్రయాణికులకు అందుబాటులో ఉండే విధంగా సికింద్రాబాద్ నాగపూర్ వంటి ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు కేటాయించాలి. సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లు జిల్లాలోని రైల్వే స్టేషన్‌లలో ఆగకపోవడంతో రామగుండం రైల్వే స్టేషన్ వెళ్లి ప్రయాణించాల్సి వస్తోంది. ప్రజా ప్రతినిధులు స్పందించి ఇప్పటికైనా రైల్వే ప్రయాణికులను సమస్యలను పరిష్కరించాలి.



ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

మందమర్రిటౌన్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : వాహనాలు నడిపేవారు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు. మంగళవారం 54వ జాయతీ భద్రత వారోత్సవాల సందర్భంగా నేషనల్ హైవే ఆధ్వర్యంలో స్థానిక జాతీయ రహదారి కేకే ఓసీపీ టోల్‌ప్లాజా వద్ద డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ చాలా మంది డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వాహనాలు నడుపుతారని దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలుంటాయన్నారు. అతి వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ చేయవద్దన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లే వాహనాల డ్రైవర్లు రాత్రివేళల్లో విశ్రాంతి తీసుకుని ఉదయం ప్రయాణం చేయాలన్నారు. 1971లో నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎన్‌ఎస్‌పీ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి సంవత్సరం మార్చి 4న జాతీయ భద్రత దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్టు ధరించి నడపాలని సూచించారు. అనంతరం ఉత్తమడ్రైవర్లకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు రాజశేఖర్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

మందమర్రిటౌన్, మార్చి4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని త్రిశక్తి అష్టలక్ష్మీ కామక్య దేవాలయంలో మంగళవారం వివధ విగ్రహ ప్రతిష్ఠాపన పూజ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. పండితుల వేద మంత్రోచ్ఛరణల నడుమ విగ్రహాలను ఆలయానికి ఊరేగింపుగా తీసుకవచ్చారు. అంతకుముందు సామూహిక లలిత సహస్రనామ పారాయణ పూజలు నిర్వహించారు. ఆలయంలో పండితులు వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో ప్రతిష్ఠించే విగ్రహాల జలా దివాసము పూజలు, నవాహ్నిక యజ్ఞ పూజలు చేశారు. మూడు రోజుల పాటు పూజలు జరుగనున్నాయని ఆలయ వ్యవస్థాపకులు ప్రధాన అర్చకులు సతీష్ భవాని తెలిపారు. హిందు సనాతన సాంప్రదాయాలలో కామాక్య అమ్మవారికి చాలా చరిత్ర ఉందని పేర్కొన్నారు. అంతకుముందు మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు.


ధ్వజస్తంభ పూజలు చేస్తున్న పూజారులు

చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలి


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో యాసంగి పంట సాగుకు నీటిని చివరి ఆయకట్టు వరకు అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, చెరువులు, వ్యవసాయ బోరుబావుల కింద సాగయ్యే సాయంగి పంటలకు సాగునీటిని చివరి ఆయకట్టు వరకు అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సీజన్‌లో ఒక ఎకరం కూడా ఎండి పోకూడదని, వచ్చే 10 రోజులు చాలా కీలకమైన సమయమని తెలిపారు. తాగునీరు, సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే ప్రతి గురుకు లాన్ని సందర్శించి విద్యార్థులకు నూతన మెను అమలు పై తనిఖీలు చేయాలన్నారు. కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో సాగయ్యే యాసంగి పంటల కోసం ఎత్తిపోతల పథకం, ప్రాజెక్టులు, చెరువులు, బోరుబావుల ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.

సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలను సందర్శించి భోజ నం పరిశీలిస్తామన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోతిలాల్, అధికారులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

దండేపల్లి, మార్చి4 (ఆంధ్రజ్యోతి) : మండలం లింగాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు హంగామా నిర్వహించారు. తొమ్మిదివ తరగతి విద్యార్థులు టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఇచ్చారు. ప్రిన్సిపాల్ రామగిరి రమేశ్, ఆదర్శపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జన్నారం : జన్నారంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. డీఈవో యాదయ్య, ఎంఈవో విజయ్‌కుమార్‌లు హాజరై మాట్లడారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకు న్నాయి. ఎస్‌వోలు చౌదరి, యశోద, సత్యనారాయణమూర్తి, ప్రధాపోపాధ్యా యుడు రాజమౌళి, కమలాకర్ పాల్గొన్నారు.

కన్నెపల్లి : మండలంలోని జన్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ఫేర్‌వెల్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పదవ తరగ తి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు. ఎంఈవో రాములు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భీమిని : పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఎంఈవో కృష్ణమూర్తి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదవ తరగతి వీడ్కోలు సమావేశం, పాఠశాల వార్శికోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థినులు పరిశుభ్రతపై శ్రద్ధ పెట్టాలి

లక్షెట్టిపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులు రుతుక్రమ సమయంలో పరిశుభ్రతపై శ్రద్ధ వహించాలని లక్షెట్టిపేట సీడీపీవో రేష్మా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠ శాలలో మాత శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోర బాలికలకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సీడీ పీవో మాట్లాడుతూ మహిళలకు రుతుక్రమ సమయంలో కొన్ని సమస్యలతో ఇబ్బంది పడుతుంటారని ఏలాంటి అపోహలకు పోకుండా మంచి ఆహారంతో పాటు పరిశుభ్రతను పాటించాల్సిన అవసరం ఉందన్నారు. అంతే కాకుండా ఎదుగుదలపై దృష్టి పెట్టాలని మంచి పోషక పదార్థాలు ఉన్న ఆహారం తీసుకోవాలని పలు అంశాలపై అవగా హన కల్పించారు.

అనంతరం విద్యార్థినులకు స్నాక్స్‌తో పాటు సానిటరీ కిట్స్ అందజేశారు. ఈకార్యక్రమంలో మహిళ సాదికాతర సమన్వయ కర్త సౌజన్య సూపర్‌వైజర్ మమత, విజయ, వసంత లక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

దండేపల్లి: మండలం రాజ్‌గూడలో సోమవారం సాయంత్రం ఎస్సై తహసీనోద్దీన్ గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

జన్నారం: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని సీతారామచంద్రస్వామి ఆలయంతో పాటు పక్కనే ఉన్న సత్యనారాయణ స్వామి, శివాలయంలో సోమవారం రాత్రి మూడు హుండీల తాళాలు పగులగొట్టి నగదు చోరీ చేశారు. హుండీల్లో దాదాపు రూ. 10 వేల నుంచి 15 వేల నగదు ఉండవచ్చని తెలిపారు. ఎస్ఐ రాజవర్ధన్‌ను వివరణ కోరగా ఫిర్యాదు అందిందన్నారు.

●కవ్వాల టైగర్ జోన్‌లోని జన్నారం డివిజన్‌లోని జన్నారం రేంజ్‌లో ఆదిలాబాద్ జిల్లాలోని గుడిహత్నూరు మండలం మన్నూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు మంగళవారం అటవీ ప్రాంతంలోని గోండుగూడలో పర్యటించారు. అటవీ ప్రాంతంలో అభివృద్ధి పనులు, వన్యప్రా ణులకు సంరక్షణకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.

6న మందకృష్ణ మాదిగ రాక

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 6న మంచిర్యాల జిల్లా కేంద్రానికి వస్తున్నారని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అషధికార ప్రతి నిధి, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి బుర్రి సతీష్ మాదిగ తెలిపారు. మం గళవారం మంచిర్యాలలో చార్వాక హాలులో నిర్వహించిన సమా వే శంలో ఆయన మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాలు,వర్గీకరణ వా దులు, సామాజిక న్యాయన్నా కోరుకునే ప్రజలు మందకృష్ణ మాదిగ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు సమ్మయ్య మాదిగ, మురళీకృష్ణ, శ్రీనివాస్, మల్లేష్, సారంగం, శంకర్, నరేష్, విష్ణు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

కాసిపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కాసిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీ క్షకేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ రాజేశ్వరి తెలిపారు. మొదటి సంవత్సరం 193 మంది జనరల్, 37 మంది ఒకేషనల్ విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష కంటే ముందుగానే పరీక్ష హాల్‌కు చేరుకోవాలని అధికారులు సూచించారు. ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా విద్యార్థులు పరీక్షలు రాయాలని తెలిపారు.

మందమర్రిరూరల్ : మండలంలో ఇంటర్ పరీక్షలకు అదికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఆదర్శ పాఠ శా లలో, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షల కోసం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. బుధవారం జరిగే మొదటి సంవత్సరం పరీక్షకు ఆదర్శ పాఠశాలలో 240 మంది పరీక్షలకు హాజరు కానున్న ట్లు ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ సారాతస్లీమ్ తెలిపారు.

పత్తి కొనుగోలు లక్ష్యాలను పూర్తి చేయాలి


పంగిడి సోమారం పాఠశాలలో విద్యార్థిచే పదాలు చదివిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

(5వ పేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని, నర్సరీని పరిశీలించిన ఆయన నాటేందుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని, వేసవి కాలం సందర్భంగా మొక్కలకు నీటిని అందించి పరిరక్షించాలని నర్సరీ నిర్వహకులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులను పకడ్బందీగా చేపట్టాలని, వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలతో ప్రజలకు నిరంత రాయంగా నీరందించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. శెట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించిన కలెక్టర్ నూతన మెను ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.

సమస్యలను పరిష్కరించాలని ఎంపీకి వినతి

జన్నారం, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జన్నారం మండలంలోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఆదిలాబాద్ ఎంపీ నగేష్‌ను ఆదిలాబాద్‌లో కలిసి మండల అభివృద్ధి కమిటీ నాయకులు వినతి పత్రం అందించారు. జన్నారంలో నవోదయ పాఠశాల ఏర్పాటయ్యేలా చూడాలని, జన్నారం పోలీస్‌స్టేషన్ నుంచి తపాలపూర్ వరకు అడవి ప్రాంతంలో ఫ్లైఓవర్ నిర్మించాలని, 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, సెంట్రల్ లైటింగ్ డివైడర్స్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. కన్వీనర్‌లు కొండయ్య, లక్ష్మీనారాయణ, చంద్రయ్య, రవి, సత్తన్న, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ భద్రతా వారోత్సవాలు

కాసిపేట, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ కంపెనీలో 54వ జాతీయ భద్రతా వారోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ యూనిట్ హెడ్ బాలగిరిధర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి భద్రత, శ్రేయస్సు ఎంతో కీలకమన్నారు. ప్రతి కార్మికుడు భద్రత నియమాలు పాటిస్తూ పనులను చేయాలన్నారు. కార్మికుల చేత భద్రత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దేవాపూర్‌లోని డీఏవీ పాఠశాలలోని విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్, ఓరియంట్ కంపెనీ హెచ్ ఆర్ జీఎం ఆనంద్ కులకర్ణి, కంపెనీ వర్కర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ముందస్తు అరెస్టు

భీమిని, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : హైదరాబాద్‌లో ప్రజావాణిలో తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు ఇవ్వడానికి వెళ్తున్న అంగన్వాడీ టీచర్లను మంగళవారం పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి దాగాం రాజారం మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలు మహేశ్వరి, కవిత, సులోచన, లక్ష్మీ, నిర్మల, శ్రీలక్ష్మీ, విజయలక్ష్మీ, జమీల్‌బీ ఉన్నారు.

తాండూర్ : అంగన్‌వాడీ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుమేరకు మిని, అంగన్‌వాడీ టీచర్స్ హైద రాబాద్‌లోని ప్రజావాణిలో తమ సమస్యలపై వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న విజయలక్ష్మీ, శ్యామల శోభలను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లకు తరలించడం అన్యాయని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం అన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి


రాజలింగు(ఫైల్)

మంచిర్యాల క్రైం, మార్చి4 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ మండలం వేంపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గుడిపేటకు చెందిన మేడిశెట్టి రాజలింగు(43), అతడి భార్య సుజాతతో కలిసి మంచిర్యాలలో షాపింగ్ చేసి తిరిగి వస్తుండగా వేంపల్లి వద్ద ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టడంతో రాజలింగుకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే అతడిని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సుజాత పరిస్థితి కూడా విషయమంగా ఉంది. ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

చెన్నూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : పరీక్షల సమయం కావడంతో ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులు ఒత్తిడికి గురి కావద్దని చెన్నూరు సీఐ రవీందర్ పేర్కొన్నారు. మంగళవారం చెన్నూరు పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

తాండూర్ : పరీక్షల సమయం ఆందోళన పడవద్దని తాండూర్ తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్ అన్నారు. మంగళవారం తాండూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తహసీల్దార్ తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ పదవ తరగతి పబ్లిక్‌పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు తహసీల్దార్ పలు సూచనలు చేశారు. అనంతరం వంటగ దిని పరిశీలించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ ఏజజోద్దీన్, కేజీబీవీ ఎస్‌వో కవిత తదితరులు ఉన్నారు.

జైపూర్ : పదవ తరగతి విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షల పట్ల ఒత్తిడికి గురి కావద్దని ప్రశాంతంగా చదువు కోవాలని జిల్లా అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి భాగ్యవతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించారు. రాత్రి వసతి గృహంలో బస చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసి విద్యార్థినులతో కలిసి నిద్రించారు. బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి సుధాలక్ష్మీ పాల్గొన్నారు.

తాండూర్: కలెక్టర్ ఆదేశాల మేరకు తాండూర్ మండల కేంద్రంలోని మహాత్మజ్యోతిబాపులే బీసీ బాలుర వసతి గృహంలో సోమవారం రాత్రి మంచిర్యాల జిల్లా డీఐఈవో, మండల స్పెషల్ ఆఫీసర్ అంజయ్య, ఎంపీడీవో శ్రీనివాస్‌తో కలిసి హాస్టల్లో బస చేశారు. అంతకుముందు అధికారులు హాస్టల్లో వసతులు, రికార్డులు, విద్యార్థుల హాజరును పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులతో కలిసి నిద్రించారు.


లక్షెట్టి పేట: ఈఏడాది పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వందకు వందశాతం ఉత్తీర్ణత సాదించాలని ఏసీఎంవో మార్త రాజమౌళి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులకు భయం వీడేందుకు అవగాహన కల్పించారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణతపై వంద రోజుల కార్యక్రమ అములుపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటీడీవో పురుషోత్తం, హెచ్‌డబ్లువో మల్లారెడ్డి, స్పోర్ట్స్ ఆఫీసర్ జీవరత్నతో పాటు హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


భీమిని : విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించాలని మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ బికర్ణ దాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల ఆశ్రమ పాఠశాలను వారు సందర్శంచారు. విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో సౌకర్యాలు పరిశీలించారు. వారి వెంట ఎంపీడీఓ గంగామోహన్, ఆర్ఐ వెంకటేష్, ప్రత్యేకాధికారి శారద ఉన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

నెన్నెల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులకు అనుగునంగా పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని భీమిని ఏడీఏ సురేఖ అన్నారు.

మండల వ్యవసాయ అధికారి పుప్పాల సృజనతో కలిసి చిత్తాపూర్ శివారు పంట పొలాలను మంగళవారం ఆమె పరిశీలించారు. ఏఈవోలు రామ్‌చందర్, సుప్రజా, మౌనిక ఉన్నారు.





రోడ్డున్నా.. బస్ రాదు 6

దయ చేసి వినండి... ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపండి 7

విద్యుత్ సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

గర్మిళ్ల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సమస్యల పరిష్కారం, వినియోగదారులకు మెరుగైన విద్యుత్ అందించడానికి విద్యుత్ ప్రజావాణి కార్యక్రమం చేపడుతున్నామని విద్యుత్ మంచిర్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గంగాధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఫిర్యాదులను తీసుకుని వాటిని సకాలంలో పరిష్కరించేందుకు ప్రతి సోమవారం విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నా మన్నారు. సర్కిల్ పరిధిలోని అన్ని ముఖ్య కార్యాలయాల్లో ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుంచి 1గంట వరకు, సర్కిల్ కార్యాలయంలో అదేరోజు మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ప్రజావాణి నిర్వహిస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం దుర్మార్గం

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్‌పార్టీ నుంచి తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం దుర్మార్గమని జాతీయ బీసీహక్కుల పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సాయిరాం నగర్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ కులగణన తప్పులతడక అన్నందుకు తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం బీసీ సమాజాన్ని అవమానించడమేనన్నారు. నాయకులు శ్రీనివాస్, యాదనబోయిన రాజన్న యాదవ్ ఉన్నారు.

పత్తి కొనుగోలు లక్ష్యాలను

త్వరగా పూర్తి చేయాలి

● కలెక్టర్ కుమార్ దీపక్

చెన్నూరు, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో పత్తికొనుగోలు లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్‌కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం చెన్నూరు మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి జిన్నింగు మిల్లుల యాజమా నులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు కొరకు జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రభుత్వం పత్తి మద్దతు ధర క్వింటాళుకు రూ. 7521 నిర్ణయించడం జరిగిందని, దళారులను నమ్మి మోసపోకుండా రైతులు కొనుగోలు కేంద్రాల్లో పత్తిని విక్రయించి లబ్ది పొందాలని తెలిపారు. జిన్నింగు మిల్లుల యాజమానులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రక్షణ చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు జరిగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పత్తినిలువ పేరుకు పోకుండా చూడాలని, పత్తిమిల్లుల్లో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుజాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు ప్రక్రియ పూర్తయిన 7 రోజుల్లోగా ఆన్‌లైన్ ద్వారా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సూచించారు. పత్తి కొనుగోలు, ప్రెస్సింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మోహన్, సీసీఐఅధికారులు, ఏఈవోలు జిన్నింగు మిల్లుల నిర్వహకులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

కోటపల్లి : పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధచూపాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మండలంలోని పంగిడిసోమారం , శెట్‌పల్లి గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులచే పదాలను, అక్షరాలను చదివించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజు పాఠశాలకు విద్యార్థులు వచ్చేలా ఉపాధ్యాయులు..

(తరువాయి 7లో)

కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కమిషనర్ శివాజీకి వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

మంచిర్యాల క్రైం, మార్చి4 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల ము న్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు కమిషనర్ శివాజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ జీహెచ్ఎంసీ కార్మికులకు ఇస్తున్న వేతనం రూ.28వేలు అందించాలని, కార్మికులం దరి పీఎఫ్‌లో డేట్‌ఆఫ్‌బర్త్ సరి చేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో హరిక్రిష్ణ, రాజేశ్వరి, దుర్గమ్మ, తిరుపతి పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు చేయడం లేదని రైతు నిరసన

లక్షెట్టిపేట, మార్చి4 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట సీసీఐ సెంటర్‌లో పత్తి కొనుగోళ్లు చేపట్టడం లేదని రైతు నిరసన తెలిపాడు.. మండలంలోని జెండావెంకటాపూర్ గ్రామానికి చెందిన రైతు కారుకూరి కిషన్ తాను పండించిన పత్తిని ఈనెల 2వ తేదీన సీసీఐ సెంటర్‌కు తెచ్చాడు.. సెంటర్ నిర్వాహకులు మిల్లులో పత్తి నిలువలు ఎక్కువగా ఉన్నాయంటూ కొనుగోళ్లను నిలిపివేసారు. కానీ జిన్నింగ్ మిల్లులో నిలువలు లేవని మిల్లు మొత్తం ఖాళీగా ఉందని దళారులు తక్కువ ధరకు కొని ఇదే మిల్లులో అన్‌లోడ్ చేస్తున్నారంటూ సదరు రైతు ఆవేదన వ్యక్తం చేసాడు. ఎన్ని సార్లు అడిగినా పత్తి కొనకపోవడంతో విసుగు చెంది తాను తెచ్చిన పత్తి లోడ్ ట్రాక్టర్‌ను జాతీయ రహదారికి అడ్డంగా పెట్టి ట్రాక్టర్ పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసాడు. సమాచారం అందుకున్న లక్షెట్టిపేట ఎస్సై సతీష్ అక్కడకు చేరుకుని రైతుకు నచ్చజెప్పడంతో శాంతించాడు. కావాలనే దళారులు రైతుల పొట్టగొడుతున్నారని క్వింటాలుకు వెయ్యి రూపాయల వరకు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇదే సీసీఐలో అమ్మకాలు జరుపుతున్నట్లు రైతు ఆరోపించాడు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నస్పూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను మెరుగు పర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయు) ఆధ్వర్యంలో కార్మిక శాఖాధికారి ప్రమోద్‌కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భవననిర్మాణ రంగంలో రోజురోజుకు కార్మికవర్గం పెరుగుతుం దని, వారికి భద్రత, చట్టబద్ధ హక్కులను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీల భవన నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్‌టీయు) నాయకులు మంతెన మల్లన్న, మేకల సురేందర్, భగత్ రాజేశ్, సారయ్య, అరుణ పాల్గొన్నారు.



కార్మిక శాఖ అధికారి ప్రమోద్‌కు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

సోలార్ పవర్ ప్లాంట్ కోసం స్థల పరిశీలన



సోలార్ పవర్ ప్లాంటు కోసం భూమి పరిశీలిస్తున్న అధికారులు

నెన్నెల, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేసేందుకు కేటాయించిన స్థలాన్ని మంగళవారం రెడ్‌కోసంస్థ మేనేజర్ శ్రీమన్నారయణ, డీఆర్‌డీవో కిషన్ పరిశీలించారు.

ఒక మేఘావాట్ ఉత్పత్తి సామర్థ్యంతో నిర్మించే సోలార్ పవర్ ప్లాంటుకోసం నెన్నెల శివారులోని సర్వేనంబరు 672లో 4 ఎకరాల భూమిని కేటాయించారు. సౌరవిద్యుత్ ఉత్పత్తికి స్థలం అనుకూలంగా ఉందని, రెండు కిలోమీటర్ల దూరంలోనే 33-11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఉండటంతో ఉత్పత్తి చేసిన విద్యుత్ విక్రయానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అధికారులు పేర్కొన్నారు. ఎంపీడీవో దేవేందర్ రెడ్డి, డీపీఎం సంజీవ్, ఏపీఎంలు విజయలక్ష్మి, పంజాల ప్రకాష్‌గౌడ్, ఏపీవో నరేష్, ఎంఆర్‌ఐ సులోచన తదితరులున్నారు.

రక్షణతో కూడిన విద్యుత్ ఉత్పత్తి సాధించాలి

జైపూర్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : రక్షణతో కూడిన విద్యుత్ ఉత్పత్తి సాధించాలని ఎస్టీపీపీ ఇన్‌చార్జ్ ఈడీ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం ఎస్టీపీపీలో 54వ జాతీయ భద్రత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రక్షణ జెండాను ఆవిష్కరించి ఉద్యోగులతో భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పనిలో, నిత్య జీవితంలో భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు. ఉద్యోగి భద్రతతో ఉంటే అతనిపై ఆధారపడిన కుటుంబం భద్రంగా ఉంటుందన్నారు. సింగరేణి సంస్థ భద్రతకే మొదటి ప్రాధాన్యతం ఇస్తుందని, ఆ తర్వాత ఉత్పత్తి, ఉత్పాదకతపైన దృష్టి సారిస్తుందన్నారు. భద్రత ప్రమాణాలు పాటిస్తేనే కంపెనీ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు జేఎన్ సింగ్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ సత్యానారాయణ, సముద్రాల శ్రీనివాస్, అఖిల్ కఫూర్, అజ్మీర తుకారాం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబరాలు

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కకొమురయ్య విజయం సాధించిన సందర్భంగా మంగళవారం మంచిర్యాలలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నాయకులు సంబరాలను నిర్వహించారు. స్వీట్లు పంచి పెట్టారు. టపాసులు కాల్చారు. నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొక్క కొమురయ్యను భారీ మెజార్టీతో గెలిపించిన ఉపాధ్యాయులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంతోనే అన్నివర్గాల సంక్షేమం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గంఅశోక్, పట్టణాధ్యక్షుడు రాజ్ కుమార్, నాయకులు మల్లేష్, శ్రీదేవి, జయరామరావు, సతీష్, వెంకటేశ్వర్లు, చిరంజీవి, రవి, అనిల్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, అనిల్, నరేందర్, రాజమౌళి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దండెపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపి అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించడంతో మండల కేంద్రంలో మంగళవారం బీజేపి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. వివిధ విద్యాసంస్థలకు చేరుకుని నాయకులు సిబ్బందికి స్వీట్స్ పంచిపెట్టారు. అంతకు ముందు బస్టాండ్ ఏరియాలో నాయకులు బానాసంచాకాల్చి ప్రజలకు స్వీట్స్ పంచిపెట్టడం జరిగింది. ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నాయకులు

కోటపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : టీచర్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయం సాధించడం పట్ల మంగళవారం కోటపల్లిలో బీజేపీ నాయకులు సంబరాలు నిర్వహించారు. గురువులకు వందనం కార్యక్రమం పేరుతో నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ప్రతి పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు వందనం చెబుతూ స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మంత్రి రామయ్య, మండల ఇన్‌చార్జీ కాశెట్టి నాగేశ్వర్‌రావు, జనరల్ సెక్రటరీ కందుల వెంకటేష్, బూత్ అధ్యక్షులు రాళ్లబండి శ్యామ్‌సుందర్, సీనియర్ నాయకులు చంద్రయ్య, మల్లయ్య, సంతోష్ పాల్గొన్నారు.

ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం గ్రామస్థుల నిరసన

వేమనపల్లి, మార్చి 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముల్కలపేట ఎస్సీ కాలనీలో తాగునీటి కోసం మంగళవారం కాలనీ వాసులు నిరసన వ్యక్తం చేశారు. కాలనీ వాసులు మాట్లాడుతూ గత పది రోజులుగా తమ కాలనీలోని చేతి పంపులు పనిచేయడం లేదని, మిషన్ భగీరథ నీరు కూడా రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి కోసం దూరంలో ఉన్న బోరు పంపుల వద్దకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమ కాలనీలోని నీటి సమస్య తీర్చాలని లేకుంటే ఆందోళనలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్సీ కాలనీ ప్రజలు

బీజేపీదే హవా..



- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్య గెలుపు
- పని చేసిన బీసీ వాదం
- పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ

మంచిర్యాల, మార్చి4 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉపాధ్యాయుల విభాగంలో బీజేపీకే ఓటర్లు పట్టం కట్టారు. బీజేపీ తరుపున ఎన్నికల బరిలో దిగిన బీసీ సామాజిక వర్గానికి చెందిన మల్క కొమురయ్య విజయం సాధించగా బీసీ వాదం పని చేసిందనే ప్రచారం జిల్లాలో జోరుగా సాగుతోంది. మల్క కొమురయ్య మున్నూరు కాపు కులానికి చెందినవాడు కాగ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆయనకు ఆ కులస్తులు కూడ పెద్ద మొత్తంలో మద్దతు పలికినట్లు సమాచారం. ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నికల్లో బీజేపీ తరుపున మల్క కొమురయ్య, పీఆర్‌టీయు టీఎస్ తరుపున వంగ మహేందర్‌రెడ్డి ప్రధానంగా పోటీలో నిలి చారు. ఇద్దరి మధ్య నువ్వా... నేనా అన్న చందంగా పోటి జరుగగా చివరకు విజయం కొమురయ్యనే వరించింది.

సంఘాలకు అతీతంగా ఓటింగ్...

ఇదిలా ఉండగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పా ర్టీలు, సంఘాలకు అతీతంగా ఓటింగ్ జరిగిందనే ప్రచారం జిల్లాలో జోరుగా సాగుతోంది. మొదట పీఆర్‌టీయు టీఎస్ బలపరిచిన మహేందర్ రెడ్డికి విజయం చేకూరు తుందని భావించినప్పటికి, అనూహ్యంగా బీజేపీ అభ్యర్థి వేగంగా పుంజుకున్నారు. కొమురయ్యకు మద్దతుగా బీసీ, మున్నూరుకాపు కులస్తులు ఓటర్లను ప్రభావితం చేయ గా, వంగ మహేందర్ రెడ్డికి కనీసం ఉపాధ్యాయ సంఘా లు కూడ మద్దతు ఇవ్వకపోవడం శోచనీయం. మహేం దర్ రెడ్డికి ఆ సంఘ సభ్యులే మద్దతు పలుకలేదనే ప్రచా రం సాగుతోంది. ఇతర ఉపాధ్యాయ సంఘాలు కూడ మహేందర్‌రెడ్డిని ముక్త కంఠంతో వ్యతిరేకించడంతో విజయం మల్క కొమురయ్యకు వరించిందనే ప్రచారం జరుగుతోంది. ఉపాధ్యాయ ఎన్నికల్లో కొమురయ్య, మహేందర్ రెడ్డితో పాటు పీఆర్‌టీయు తెలంగాణ తరుపున రఘోత్తం రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా ఇన్నారెడ్డి బరిలో నిలువగా సోమవారం అర్ధరాత్రి వెలువడిన ఫలితాల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య విజయకేతనం ఎగురవేశారు.

పట్టభద్రుల ఎన్నికల్లో విజయం వరించేదెవరినో...?

టీచర్స్ ఎమ్మెల్సీ ఫలితాలు విడుదల కాగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు మంగళవారం మధ్యాహ్నం ప్రారంభమైంది. చిన్నమైల్ అంజిరెడ్డి (బీజేపీ), ఆల్పోర్స్ నరేందర్‌రెడ్డి (కాంగ్రెస్), ప్రసన్న హరిక్రిష్ణ (బీఎస్‌పీ), రవీందర్‌సింగ్, మహ్మద్ ముస్తాక్ అలీ, యాదగిరి, శేఖర్‌రావు (స్వతంత్ర)లుగా బరిలో నిలిచారు. ఎన్నికల ఫలితాల మొదటి రౌండ్ మధ్యాహ్నం ప్రారంభించగా అంజిరెడ్డికి 6712, నరేందర్ రెడ్డికి 6676, ప్రసన్న హరిక్రిష్ణకు 5867, రవీందర్ సింగ్‌కు 107, మహ్మద్ ముస్తాక్ అలీకి 156, యాదగిరి శేఖర్‌రావుకు 500 మెజారిటీ వచ్చింది. మొత్తం 2,52,100 ఓట్లు (పోస్టల్ బ్యాలెట్‌తో కలిపి) పోల్‌కాగా వాటిలో 2,24,000 చెల్లుబాటయ్యాయి. మిగితా 28వేల ఓట్లు రద్దు అయ్యాయి. చెల్లుబాటు అయిన ఓట్లను కౌటింగ్ కోసం టేబుళ్లపైకి తీసుకోగా మొత్తం 11రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. ఒక్కో రౌండ్‌లో 21వేల ఓట్లను లెక్కించనున్నారు. మొదటి రౌండ్ ముగిసే సరికి బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి సమీప కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిపై స్వల్ప ఓట్ల మెజారిటీతో ముందున్నారు. బీఎస్‌పీ అభ్యర్థి ప్రసన్న హరిక్రిష్ణ సైతం కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులతో పోటి పడుతున్నారు. తుది ఫలితాలు మంగళవారం సాయంత్రం వరకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రెండవ రౌండ్ ముగిసే సరికి బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి, నరేందర్‌రెడ్డిపై 1492 ఓట్ల మెజారీటితో ముందంజలో ఉన్నారు. రెండో రౌండ్‌లో బీజేపీకి మొత్తం 14,690 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్‌కు 13,198 ఓట్లు వచ్చా యి. బీఎస్‌పీ 10,746 ఓట్లతో తృతీయ స్థానంలో ఉంది.

ఆశ్రమ పాఠశాలలో అదనపు కలెక్టర్ బస

కాసిపేట, మార్చి 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని రేగులగూడ బాలుర ఆశ్రమ పాఠశాలలో మంగళవారం రాత్రి జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్ బస చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పరీక్షల్లో ఒత్తిడికి గురి కాకుండా ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. అంతకు ముందు రేగులగూడెం, సోముగూడెం వయోజన విద్యా అభ్యాసన కేంద్రాలను పరిశీలించి మహిళలతో అక్షరాలు దిద్దించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి పురుషోత్తం నాయక్ పాల్గొన్నారు.



రేగులగూడెం అభ్యసన కేంద్రంలో మహిళల చేత అక్షరాలు దిద్దిస్తున్న అదనపు కలెక్టర్

బహిరంగ ప్రకటన

ICICI Bank

నమోదిత కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్, చక్లి సర్కిల్ సమీపాన, పాత పద్రా రోడ్, వడోదర - 390 007
కార్పొరేట్ కార్యాలయం : ICICI బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై ఋణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో మార్చి 15, 2025న తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

ఋణ ఖాతా నం.	ఖాతాదారు పేరు
శాఖ పేరు: ఆదిలాబాద్-రాజీవ్ నగర్	
664862601839	[illegible]
శాఖ పేరు: ఆర్మూర్	
069562011910	నాయిక చిన్న గంగారాం
069562012530	తోపురం నరేష్
శాఖ పేరు: ఆసిఫాబాద్	
230762000343	[illegible]
శాఖ పేరు: భువనగిరి	
380162005503	[illegible]
శాఖ పేరు: [illegible]	
220262000934	[illegible]
శాఖ పేరు: [illegible]	
221862002097	[illegible]
221862002790	[illegible]
శాఖ పేరు: గద్వాల్	
092062015665	[illegible]
శాఖ పేరు: హుజూరాబాద్, తెలంగాణ	
362962003179	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- మోతి నగర్	
236662002311	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-నిజాంపేట II	
492162000072	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్, ప్రగతి నగర్ II	
457262000197	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్- బాలాపూర్ క్రాస్ రోడ్	
726962000722	[illegible]
శాఖ పేరు: హైదరాబాద్-[illegible]	
024562009120	[illegible]
శాఖ పేరు: జగిత్యాల	
280862009430	[illegible]
శాఖ పేరు: జమ్మికుంట	
412762004217	[illegible]
412762004222	[illegible]
శాఖ పేరు: ఖమ్మం-గాంధీ చౌక్	
130862006329	[illegible]
శాఖ పేరు: కోరుట్ల	
775562000778	[illegible]
శాఖ పేరు: లింగంపల్లి	
762162000146	[illegible]
శాఖ పేరు: మహబూబాబాద్	
750162003869	[illegible]
శాఖ పేరు: మెదక్	
069062024702	[illegible]
069062024686	[illegible]
శాఖ పేరు: [illegible]	
220862001102	వేములవాడ శ్రీనివాస్
220862002020	[illegible]
శాఖ పేరు: ముధోల్-ఆంధ్రప్రదేశ్	
204562005101	[illegible] గంగాధర్
204562006218	[illegible]
శాఖ పేరు: నిజామాబాద్	
653162007392	[illegible]
శాఖ పేరు: పెద్దపల్లి	
068362019318	రవీందర్ [illegible]
శాఖ పేరు: [illegible]	
221062000078	[illegible]
శాఖ పేరు: సంగారెడ్డి	
131205010327	[illegible]
శాఖ పేరు: [illegible]	
222462001174	[illegible]
శాఖ పేరు: వనపర్తి	
131162016873	[illegible]
131162019025	[illegible]
131162022846	[illegible] సతీష్ కుమార్
131105024023	[illegible]

తేది : 05.03.2025
ప్రదేశం: జగిత్యాల, మేడ్చల్-మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, మహబూబాబాద్, నిర్మల్, కొమరం భీమ్ (ఆసిఫాబాద్), ఆదిలాబాద్, మెదక్, సంగారెడ్డి, హైదరాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్న (సిరిసిల్ల), జోగులాంబ (గద్వాల్), నాగర్‌కర్నూల్, వనపర్తి, నిజామాబాద్, ఖమ్మం.

సం/- అధీకృత అధికారి, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున